


శ్రీ పొట్టిశ్రీరాముల నెల్లూరు
# వార్త

## నేడు నెల్లూరుకు సీఎం జగన్ రాక



**నెల్లూరు రూరల్,మే 3,ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత సీఎం జగన్మోహన్ రెడ్డి 4 తేదీ శనివారం సాయంత్రం 3 గంటలకు నెల్లూరుకి విచ్చేయుచున్నారు. నెల్లూరు నగరంలోని విఆర్సి మైదానంలో హెలిప్యాడ్‌లో రానున్నారు.మూడు గంటల పదినిమిషాలకు వీఆర్సీ నుండి గాంధీ బొమ్మ వరకు రోడ్ షో నిర్వహించనున్నారు,3 గంటల 30 నిమిషాలకు గాంధీ బొమ్మ వద్దకు చేరుకుని అక్కడ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నారని వైయస్సార్సీపి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.సీఎం రాక సందర్భంగా బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,కూడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్,పర్యవేక్షిస్తున్నారు.

# నారాయణ మంత్రిగా ఉన్నప్పుడే నెల్లూరు అభివృద్ధి




**నెల్లూరు మే 3, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తెలిపాడు. శుక్రవారం రాత్రి టీడీపీ అభ్యర్థులను ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ జనసేన రాష్ట్ర అధ్యక్షుడు పవన్‌తో కలిసి, చంద్రబాబు రోడ్‌షో నిర్వహించాడు. ఈ రోడ్‌షో నగరంలోని కేవిఆర్ పెట్రోల్ బంకు నుంచి నర్తకి సెంటర్ వరకు సాగింది. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి పుష్పాలతో స్వాగతం పలికారు. చంద్రబాబు, పవన్‌లు విక్టరీ గుర్తుని చూపిస్తూ, ప్రజలకు అభివాదం చేస్తూ, టీడీపీ అభ్యర్థులను కోరుతూ ముందుకుసాగారు. నర్తకి సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ మాజీమంత్రి నారాయణ జిల్లా అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడన్నాడు. నగరంలో రూ.550కోట్లతో భూగర్భ డ్రైనేజీ, రూ.590కోట్లతో తాగునీటి పథకాలను, రూ.48వేల టిడ్కో గృహాలను, రూ. 82కోట్లతో వరద నీటి కాలువలను, కోట్లాది రూపాయలతో కాపు, బీసీ భవన్‌లని, ఘోషా ఆసుపత్రిని, మైనార్టీ బాలకల కాలేజీని, చేపలు, మార్కెట్లు, 7 అన్నాక్యాంటీన్లను, ఏసీ బస్ షెల్టర్లను ఇలా ఎన్నో అభివృద్ధి పనులను నారాయణ చేశాడన్నారు. తమ ప్రభుత్వంలో కట్టిన ఇళ్ళను కూడా, వైసీపీ నాయకులు ఇవ్వలేకపోయారని ఏద్దేవా చేశారు. మరలా తమ ప్రభుత్వం వచ్చాక, టిడ్కో ఇళ్ళ పంపిణీతోపాటు, పేదలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి, ఇంటి నిర్మాణాలకు నిధులు ఇస్తామన్నారు. జగన్ అరాచకాలను తట్టుకోలేక కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తిరుగుబాటు చేశాడన్నాడు. పుట్టినగడ్డకు సేవ చేసేందుకు మాత్రమే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పోటీ చేస్తున్నాడు. ఏ-2 ముద్దాయి విజయసాయిరెడ్డికి, వేమిరెడ్డికి ఉన్న తేడాని ప్రజలు గమనించుకోవాలన్నాడు. పొంగూరు నారాయణ, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలని గెలిపించుకోవాలని కోరారు. అలాగే నేను సీఎం కాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ, జగన్ తీసుకొచ్చిన అక్రమ ల్యాండ్ టైటిల్‌పై పెడతానని హామీ ఇచ్చాడు. వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించి ఆ పార్టీకి అంత్యక్రియలు జరపాలన్నాడు.

జనసేన రాష్ట్ర అధ్యక్షుడు పవన్ మాట్లాడుతూ నేను తిరుగాడిన నెల్లూరులో ఇంత పెద్ద ఎత్తున జనసైనికులు, ప్రజలు, టీడీపీ,బీజేపీ కార్యకర్తలు స్వాగతం పలకడం మనసు పులకరిస్తుందన్నాడు. గతంలో తాను ట్రంక్‌రోడ్డులో తిరిగిన గత స్మృతులను గుర్తుకి తెచ్చుకున్నాడు. గతంలో తాను కాలేజీ ఎగ్గొట్టి ఒక మిత్రుడి పుస్తకాల షాపులో పుస్తకాలు చదివే వాడినన్నాడు. వేలాది పుస్తకాలు చదివినందువల్ల ఆ జ్ఞానం ఇంటర్ పాస్ అయ్యేందుకు ఉపయోగపడకపోయినా..ప్రపంచ విజ్ఞానం వంటబట్టిందన్నాడు. పుచ్చలపల్లి సుందరయ్య లాంటి వారి స్ఫూర్తితో ప్రశ్నించేతత్వం అలవాటు చేసుకున్నానన్నాడు. అ జ్ఞానం ఇప్పుడిలా జగన్ అవినీతిని ప్రశ్నించగలుగుతున్నానని తెలిపాడు. నేను ఒక రాజకీయపార్టీని స్థాపించగలిగానంటే, నెల్లూరులో తిరుగాడిన నేలే స్ఫూర్తి అని అన్నాడు. నెల్లూరు అంటే నాకు ప్రత్యేక అభిమానమన్నాడు. ఈ సింహపురి గడ్డ అన్యాయాన్ని, అవినీతిని ప్రశ్నించేందుకు తోడ్పడిందన్నాడు. రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తున్న పాలకులకు బుద్ధి చేప్పేందుకు వారిని ప్రశ్నించి తీరాలన్నాడు. అందుకు మీ ప్రాణాలకు ముందు నా ప్రాణాలను అడ్డువేస్తానన్నాడు. గూండా రాజ్యాన్ని అంతం చేద్దామని పిలుపునిచ్చాడు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ పాల్గొన్నారు.

## ఉలవపాడులో ఇంటూరి సౌజన్య ఇంటింటి ప్రచారం



**ఉలవపాడు మే3 ,ప్రభాతవార్త** ఉలవపాడు పంచాయతీలోని ట్రంకు రోడ్డు కొత్తూరు మసీదు ప్రాంతాలలో ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య మండల నాయకత్వం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటలికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశాన్ని గెలిపించాలని ప్రార్థించారు. సైకిల్ గుర్తుకుఓటు వేసి తెలుగుదేశాన్ని గెలిపిస్తామని అభయం ఇచ్చారు. ఇంటూరి నాగేశ్వరరావు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు ప్రజా సేవ కోసం పరితపించే నాయకులని, వారు రాజకీయాల్లోకి రాక ముందే ప్రజాసేవకు అంకితమై దాతృత్వం కలిగిన వారన్నారు. ఇద్దరు ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఇప్పుడే వచ్చారని, వారిద్దరిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు మరియు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గుర్తు సైకిల్ అని, రెండుఓట్లను సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఆమె వెంట మండల మరియు గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు ఉన్నారు.

## సజావుగా ఎన్నికలు నిర్వహణ




**నెల్లూరు అర్బన్,మే3,ప్రభాతవార్త** ఎన్నికల్లో పొరపాట్లు జరగకుండా సజావుగా ఎన్నికలు నిర్వ హించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ అన్నారు.బుధవారం స్థానిక డీకె డబ్ల్యూ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో పోలింగ్ అధికారులకు,సహాయ పోలింగ్ అధికారులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు,వి.వి ప్యాడ్స్ నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.అనంతరం నెల్లూరు రూరల్ మండల కనపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న నెల్లూరు రూరల్,నెల్లూరు సిటీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌ల కమిషనింగ్‌న జిల్లా కలెక్టర్ పరిశీలించారు.అక్కడ ఉన్న స్ట్రాంగ్ రూములను,కౌంటింగ్ హాల్‌లను ఆయన పరిశీలించారు.అనంతరం నెల్లూరు ప్రభుత్వ పాలటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న కోవూరు నియోజకవర్గానికి సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్,వి,వి ప్యాడ్‌ను కమిషనింగ్‌ను కలెక్టర్ పరిశీలించారు. వెంకటేశ్వరపురం వద్దఉన్న ఎస్ఎస్‌టి చెక్‌పోస్ట్‌ను ఆయన తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా,జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం: విజయసాయిరెడ్డి



**కొడవలూరు మే 3 ప్రభాతవార్త:** పేద, బడుగు బలహీన వర్గాలు చూసుకోకుండా సంక్షేమ పథకాలు అందించి మహానాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం అని వైసీపీ నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కోవూరు నియోజవర్గంలోని కొడవలూరు నార్త్‌రాజుపాలెంలో శుక్రవారం వైసీపీ, ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి, డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావ సమక్షంలో, స్థానిక వైసీపీ నాయకులతో, కార్యకర్తలతో కలసి రాలీగా ఎన్నికల ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థిగా వేణుంబాక విజయసాయిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ అధికారంలోకి వస్తే, రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల కుటుంబాలు సంక్షేమ పథకాలు అందుకుంటున్నాయి అని తెలిపారు. అంతేకాక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యా, వైద్యానికి ప్రముఖ్యత ఇచ్చారని తెలిపారు. ముఖ్యంగా యవతకు ఉపాది కల్పనగా జాబ్ మేళా నిర్వహిస్తామని, అందులో ప్రతి ఒక్కరికి ఉద్యోగం వచ్చే విధంగా అవకాశం కలపిస్తామని, యువతకు భరోసా కల్పించారు. మహిళలకు ఒక్కసారి అలోచించి ఫ్యాన్ గుర్తికి ఓటు వేయాలని తిరిగి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, నను ఎంపీగా, ప్రసన్నకుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్టాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న నాకు మరియు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, ఎపిపి గాలి జ్యోతి, మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, య ల్లాయపాలెం ఇసనాక సునీల్‌రెడ్డి, చెక్క మనోహర్ , మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎప్పుడైనా ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు ఇచ్చారా :వీపీఆర్



కందుకూరు, మే3, ప్రభాతవార్త చంద్రబాబు రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే ఉద్యోగులకు, పెన్షనర్లకు తప్పకుండా 1వ తేదీనే జీతం ఇస్తారని నెల్లూరు పార్లమెంటు ఎన్‌డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కందుకూరులోని కోవూరు రోడ్డు 8వ లైన్‌లో పెన్షనర్లు, సీనియర్ సిటిజన్ల ఆత్మీయ సమావేశం రిటైర్డ్ ఉద్యోగి రావులకొల్లు వెంకటేశ్వర్లు(ఆర్‌వీ) ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా పార్లమెంటు అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి వచ్చిన వారంతా నేతలతో ఆవేదనను పంచుకున్నారు. రాష్ట్రం విభజన తర్వాత చంద్రబాబు 43శాతం పిట్మెంట్ ఇస్తే జగన్ వచ్చాక 26 శాతం రివర్స్ పీఆర్సీ ఇచ్చారని అన్నారు. ఇప్పటికే నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, అరియర్స్ కూడా చెల్లించలేదని అన్నారు. టీడీపీ పాలనలో ఒకటి రెండు తేదీల్లో జీతాలు, పెన్షన్లు చేతికి అందేవని, ఇప్పుడు 15వ ఏతదీకి కూడా అకౌంట్లో డబ్బులు పడటం లేదని వాపోయారు. హెల్త్ కార్డు కోసం నెలకు రూ.300 చొప్పున కట్ చేస్తున్నారని అయినప్పటికి ఏ ఆసుపత్రిలో కూడా క్యాష్ ట్రీట్మెంట్ అందడం లేదని బాధపడ్డారు. మళ్లీ టీడీపీ ప్రభుత్వం వస్తేనే తమ కష్టాలు తీరుతాయన్న గట్టి నమ్మకంతో ఉన్నామని వారంతా తెలియజేశారు. అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ప్రభుత్వంలో అభివృద్ధిలో మిమ్మల్ని అందరిని భాగస్వామ్యం చేస్తామని, మీ సూచనలు సలహాలతో ముందుకెళ్తామని తెలిపారు. కందుకూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలిపే విషయాన్ని తాను అప్పుడే వ్యతిరేకించానని, కానీ జగన్ చుట్టూ ఉండే కోటరీ తన మాటలను పెడ చెవిన పెట్టి ప్రజల అభిష్టానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నారని వ్యాఖ్యానించారు. ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇవ్వడం పెద్ద విషయం కాదని, చిత్తశుద్ధి ఉంటే సాధ్యమవుతుందన్నారు. బటన్లు నొక్కితే ఉపయోగం లేదని, అందుకు సమాంతరంగా అభివృద్ధి పనులు చేయాలన్నారు. అప్పుడే రాష్ట్రం బాగు పడుతుందని స్పష్టం చేశారు. ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గురుసమానులైన మీ అందరికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఏ ఇబ్బంది వచ్చినా తనను కలవచ్చని ధైర్యం చెప్పారు. నూకసాని బాలాజీ మాట్లాడుతూ



రాబోయే ప్రభుత్వంలో పెన్షనర్లు, సీనియర్ సిటిజన్లకు మేలు చేసేలా చంద్రబాబు ఇప్పటికే కీలక నిర్ణయాలు తీసుకున్నారని, అవ్వన్నీ తప్పక అమలు చేస్తారని హామీ ఇచ్చారు. దాదాపు 200 మందికి పైగా సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సంఘం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చిమ్మిరి నరసింహం, ప్రతినిధులు మంచిరాజు మురళీమోహన్, కేవస్ వెంకటేశ్వర్లు, శ్రీరామగిరి రామచంద్రరావు, గణపతిరాజు, శేషగిరిరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## నిరాశ,నిస్పృహలతో విమర్శలకు దిగుతున్నారు : ఎమ్మెల్యే



**ఆత్మకూరు,మే3,ప్రభాతవార్త** ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆత్మకూరు మండలం రావులకొల్లు, చెర్లోయడవల్లి, నారంపేట, నాగులపాడు, జంగాలపల్లి, అశ్వినిపురం, నువ్వురుపాడు, దేపూరు, బండారుపల్లి గ్రామాల్లో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో గతంలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమం, ప్రస్తుత మానిఫెస్టోను వివరించారు. ఆత్మకూరు నియోజకవర్గానికి అత్యావశ్యకమైన హైలెవల్ కెనాల్, నడికుడి శ్రీకాళహస్తి రైల్వే లైను అభివృద్ధి పనుల గురించి చర్చిస్తూ ప్రజలకు వివరిస్తున్నామని అయితే ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఇలాంటి వాటిపై మాట్లాడకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. జిల్లా పాలనాధికారిపై కూడా ఏకవచన సంబోధనతో విమర్శలు చేశారని అదే విధంగా తనను, తమ పార్టీ నాయకులను వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని ప్రజలు వెంట రాకపోవడంతో విమర్శలకు దిగుతు న్నారన్నారు. హైలెవల్ కెనాల్ పనులు ప్రారంభమైనప్పటి నుండి 9సంవత్సరాల ఆత్మకూరు నియోజకవర్గానికి ప్రజా ప్రతినిధిగా వ్యవహరించిన ఆయన హయాంలో పనులు ముందుకు సాగలేదన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక రెండవ విడత పనులు మొదలు పెట్టామన్నారు. మొదటి విడత పనులు ఎక్కడ ఆగిపోయిందో కూడా విచారించి పనులు చేయిస్తున్నారన్నారు. భూసేకరణ పనులన్నింటివని పూర్తిచేశా మన్నారు. జగనన్న ప్రస్తుతం చెప్పింది చేస్తున్నాం, చేసేది చెబుతున్నాం కాబట్టి ధైర్యంగా ప్రతి ఒక్కరిని అడుగుతున్నామన్నారు. ఆత్మకూర ఉనియోజకవర్గంలో వేమన్న ప్యాకేజీతో అనేక మంది నాయకులను ప్రలోభాలకు గురిచేశారని అయితే ప్రతిపక్షాలు ఎన్నో ప్రలోభాలకు గురిచేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని , జగనన్న మానిఫెస్టోపై ప్రతి ఒక్కరికి నమ్మకం ఉందని మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్ళీ ముఖ్యమంత్రిగా జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జడ్పీటిసి సభ్యురాలు ప్రసన్నలక్ష్మీ, రూరల్ వైసిపి కన్వీనర్ ఎం.జితేంద్రనాథ్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ఎం.రాజేంద్రనాయుడు , వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## టిడిపిని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**నెల్లూరు రూరల్, మే 3, ప్రభాతవార్త** సిఎం జగన్మోహన్ రెడ్డి పాలనపై అపార నమ్మకంతో పార్టీ జెండాను మోసేందుకు వైసిపిలో చేరుతున్న వారి సంఖ్య రోజురోజుకి పెరుగుతుందని పార్టీ నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం, సీతారామపురం మండలంలో టిడిపికి చెందిన నాయకులు చేజర్ల సుబ్బారెడ్డి సహా పార్టీలో చేరిన పలువురికి శుక్రవారం విజయసాయిరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వారితో పాటు సిటి నియోజకవర్గం 51వ డివిజన్‌లో టిడిపి, వామపక్ష పార్టీలలో పనిచేసిన 50 కుటుంబాలు పార్టీ జిల్లా ఎస్సి విభాగ అధ్యక్షుడు పందిటి కామరాజుతో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## మండుతున్న వేసవి ఉష్ణోగ్రతలు




**నెల్లూరుఅర్బన్,మే3,ప్రభాతవార్త** జిల్లాలో వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకి పెరుగుతున్న దృష్ట్యా కార్మికులు,ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.వివిధ దుకాణాల్లో పనిచేసే కార్మికులు,ఉద్యోగులకు ఎండ తీవ్రతను బట్టి పనివేళలు నిర్ణయించాలని దుకాణాలు నిర్వహకులకు సూచించారు. రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణ సంస్థ సూచించిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు.హెల్త్‌చెకప్‌లు చేయిస్తూ కార్మికుల ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నారు.అత్యవసర ఐస్‌ప్యాక్స్‌లు,ఓఆర్ ఎస్,ఐవి ఫ్లూయి డ్స్,ఫస్ట్‌ఎయిడ్ కిట్లు పని ప్రదేశాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.ప్రతి రోజు మధ్యాహ్నం 12గంటల నుండి 4గంటల వరకు బయటకు రాకుండా ఉండాలన్నారు.ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులు ఎండ తీవ్రతలో పనిచేసేటప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు.ఎప్పుడు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.ఎండలో నుండి వచ్చిన వెంటనే నీరుకానీ,నిమ్మరసం గానీ,కొబ్బరి నీరు కానీ తాగాలన్నారు.వడదెబ్బకు గురైన వారు సాధారణ స్థితికి రాకపోతే శీతల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంకు తీసుకెళ్లాలన్నారు.ఉప్పు కలిపిన మజ్జిగ,గ్లూకోజ్,ఓఆర్‌ఓస్ కలిసిపి నీటిని తరుచూ తీసుకోవాలన్నారు.బాలింతలు,చిన్నపిల్లలు,వయోవృద్ధులు ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బయట తిరగరాదన్నారు.కార్మికులందరూ ఎండ తీవ్రతకు ఇబ్బందులు పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రజలందరూ కూడా అత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు.

## సూపర్ సిక్స్ పథకాలు టిడిపి గెలుపుకు నాంధి



**ముత్తుకూరు,మే3,ప్రభాతవార్త** కూటమి గెలుపుకు నాంధి అని టిడిపి సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.శుక్రవారం ముత్తుకూరు మండలంలోని నారికేళ్లపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మ్యానిఫెస్టోలు ప్రజల నుండి విశేష స్పందన వస్తుందన్నారు.టిడిపి అధికారంలోకి రాగానే పరిశ్రమలు వస్తాయని,నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని,మత్స కార్యరేత పెండింగ్ ప్యాకేజీ 18500ను గెలవగానే మండలంలో పంపిణీ చేస్తామన్నారు. సర్వేపల్లి నియోజకవర్గాన్ని అంటిపెట్టుకున్న ఉన్న సోమిరెడ్డిని ఈ సారి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి,స్థానిక నాయకులు గోపాల్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,సురేష్,నాగరాజు,మల్లికార్జున యాదవ్ మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రారంభమైన ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ



**నెల్లూరు అర్బన్,మే3,ప్రభాతవార్త** జిల్లా వ్యాప్తంగా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ప్రారంభమైందని,తొలిరోజు శుక్రవారం 2,22,917స్లిప్పులను అందించామని జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి హరినారాయణన్ తెలిపారు.శుక్రవారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఈ నెల 8న జిల్లా వ్యాప్తంగా ఓటరు స్లిప్పులను ప్రతి ఇంటికి బిఎల్‌వోలు,సూపర్వైర్ల ద్వారా అంది స్తామన్నారు.అలాగే శుక్రవారం నుండి 85సంవత్సరాలు పైబడిన వృద్ధులు,వికలాంగులకు అనుమతి మేరకు వారి ఇంటి వద్దకే వెళ్లి అధికారులు ఓటు సేకరించే కార్యక్రమం కూడా ప్రారంభమైందని కలెక్టర్ చెప్పారు.ఈవీఎంల కమిషనింగ్ కూడా చేపట్టామన్నారు.జిల్లాలో ఏప్రిల్ 25నుండి మొత్తం ఒటర్లు 20,62,439మంది నమోదైయ్యారని,వీరిలో పురుషులు 10,08,792మంది,మహిళలు10,52,819థర్ జెండర్ 828మంది ఉన్నట్లు కలెక్టర్ చెప్పారు.ఎన్నికల ప్రక్రియకు సంబంధించి జిల్లా యంత్రాంగం చేపడుతున్న అన్ని కార్యక్రమాల్లో రాజకీయపార్టీల ప్రతినిధులు,భాగస్వామ్యం కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు.ఈ సమావేశంలో డిఆర్‌వో లవన్న,టిడిపి ప్రతినిధులు రసూల్,హరికృష్ణ,వైసీపీ నుండి మురళీధర్‌రెడ్డి,కాంగ్రెస్ నుండి బాలసుధాకర్,ఎలక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం,తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు



**కోవూరు, మే 3 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలకు ఆకర్షితులై కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌కు చెందిన బీజేపీ జిల్లా కార్యదర్శి ఉదయగిరి అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి షేక్ మునజ్ శుక్రవారం బీజేపీ సభ్యత్వానికి రాజీనామా చేసి తనతో పాటు 60 కుటుంబాలను డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రసన్నకుమార్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని చేయాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఈసందర్భంగా ఆయనపిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తాం



**కోవూరు, మే 3 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై పార్టీ పైన, తమపైన పూర్తిస్థాయిలో నమ్మకం పెట్టుకుని ఇతర పార్టీల నుంచి టీడీపీలో చేరుతున్న వారికి సముచిత స్థానం కల్పించడమే కాకుండా వారు చెప్పే సమస్యలను సానుకూలంగా పరిష్కరించేలా తనవంతు చర్యలు తీసుకుంటానని కోవూరు ఉమ్మడి టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని గమళ్లపాలెం గ్రామానికి చెందిన నిమ్మల శ్రీనివాసులు వారి మిత్ర బృందం మరో 20 కుటుంబాల సభ్యులు శుక్రవారం వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరందరికి ఆమె పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార పార్టీ నుంచి అనేకమంది నేతలు, కార్యకర్తలు అందులో ఇమడలేక స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలు మహిళలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. వైసీపీలో అగ్రనేతల దాడులకు , విమర్శలకు తట్టుకోలేక స్వచ్ఛందంగా తమ పార్టీలో చేరుతూన్నరన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై. విజయ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ నాయకులు పి. మధుసూదన్‌రావు, జి. అశోక్‌కుమార్, వేమారెడ్డి బాలకృష్ణారెడ్డి, హరికృష్ణారెడ్డి, కోదండరామ స్వామి దేవస్థానం చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, నల్లపరెడ్డి సురేష్‌రెడ్డి, సాధిక్, పంతంగి రాము, దాసరి మురళి, మల్లికార్జున్‌రెడ్డి, సురేష్, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా ఆమెకు పూలవర్షం కురిపిస్తూ ర్యాలీగా స్థానిక మహాలక్ష్మమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వైయస్సార్సీపిలో చేరిన టిడిపి ముఖ్య నాయకులు



**నెల్లూరు రూరల్,మే 03,ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని 25వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ బుజిబుజా నెల్లూరు ప్రాంతానికి చెందిన పలువురు టిడిపి ముఖ్య నాయకులు శుక్రవారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేరారు.మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు బద్దేపూడి రవీంద్ర ఆధ్వర్యంలో నావూరు హరిబాబు,బండ్ల నరసింహులు,షేక్ నజీర్ భాషా తదితరులు స్వచ్ఛందంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై స్వచ్ఛందంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన టిడిపి నాయకులను మనస్ఫూర్తిగా అభినందించి వారందరికీ వైసీపీ కండువా కప్పి సాధనంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నాని వవైఊసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు.తమపై నమ్మకం ఉంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గౌరవప్రధమైన ప్రాధాన్యతను ఇవ్వడంతో పాటు సముచితమైన స్థానం కల్పించడం జరుగుతుందని వారందరికీ భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బంది కలిగిన అండగా ఉంటానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్,25వ డివిజన్ పరిశీలకులు కోటేశ్వరరెడ్డి 25వ డివిజన్ ఇన్చార్జి నవాబ్ జాన్,జే సి ఎస్ కన్వీనర్ ధారా వంశీ,వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుచ్చి బస్టాండ్‌లో ఓటర్ హెల్ప్‌లైన్ పెసిలిటేషన్ ప్రారంభం



**బుచ్చి మే 3 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్ సెంటర్‌లో పోలీస్ అవుట్ పోస్టు వద్ద ఓటర్ హెల్ప్‌లైన్ పెసిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించారు.ఓటర్‌యొక్క ఓటు ఎక్కడ నమోదు అయినది వివరాలను ఫోన్ నెంబర్ ద్వారా గాని ఓటర్ ఐడి ద్వారా గాని తెలియజేస్తారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ కమీషనర్ రమణబాబు, మండల అభివృద్ధి అధికారి రాజ్యలక్ష్మి, కోవూరు నియోజకవర్గం స్వీప్ నోడల్ ఆఫీసర్ వెంకటరత్నం,స్వీప్ సభ్యులు రవిశంకర్‌రెడ్డి, మల్లేశ్వరరెడ్డి, రాజశేఖర్, బుచ్చి మండలం ఏపిఎం లలితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో సంతృప్తి వ్యక్తం



**నెల్లూరు రూరల్, మే 3, ప్రభాతవార్త :** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పనితీరుపై ప్రజలు పెద్ద ఎత్తున సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, కొద్ది రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి అఖండ మెజారిటీతో విజయం సాధిస్తుందని, జగన్మోహన్ రెడ్డి రెండో సారి ముఖ్యమంత్రి అవుతున్నారని వైసిపి యువనేత, పార్టీ నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం నగరంలోని 8వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ మొగలపల్లి కామాక్షి దేవి, డివిజన్ పార్టీ ఇన్చార్జి దంతాల రఘు, పార్టీ నేతలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక మేనిఫెస్టో విడుదల చేసినట్లు తెలిపారు. మేనిఫెస్టోల్లో విడుదల చేసినట్లు తెలిపారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా నెల్లూరు నగరాన్ని గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తారని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఐటీ సెజ్‌లు, పరిశ్రమలు, స్పోర్ట్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని తప్పక నెరవేరుస్తారని అన్నారు. ప్రచారంలో ప్రజలు మమ్మల్ని ఎంతగానో ఆదరిస్తున్నారు. ఇదంతా జగనన్న అందించిన సుపరిపాలన ఫలితమేనని అన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని మనసాక్షిని ప్రశ్నించుకొని వైఎస్సార్‌సిపికి ఓటువేయాలని కోరారు. ఎంపిగా తన తండ్రి విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యేగా ఖలీల్ అహ్మద్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది. పనిచేసే ప్రభుత్వానికే ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు. స్థానిక నేతలు షేక్ రసూల్, రాజేంద్ర ప్రసాద్, జిల్లా పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిల్ల గౌరి, కర్తంజ్యోతి, రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ వెంకటాచలం హిమబిందు, మాదవి వర్మ, బెందాళం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసింది ప్రసన్న కుమార్ రెడ్డి

**విడవలూరు, మే 03,ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది ఎవరు అంటే మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నఅఇ సోదరుడు రాజేందర్ రెడ్డి శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి కోవూరు వైకాపా అభ్యర్థి ప్రసన్న కుమార్ రెడ్డిని ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డిని గెలిపించుకుని వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలను కోరారు. ఈ రోజు రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి మేనిఫెస్టో పెట్టిన అన్ని పథకాలు అమలుచేసి ప్రజలకు అందించిన నాయకుడు ఎవరంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తెలిమజేశారు. కోవూరుకు టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నటువంటి నాయకురాల మాటలు ఎవరు నమ్మొద్దని పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పొండ్ల అచ్యుత్ రెడ్డి, కాటంరెడ్డి నవీన్ రెడ్డి, పొన్నులూరు మురళి రెడ్డి, మల్లి, ధనలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నర్రా భాస్కర్ యాదవ్ టిడిపిలో చేరిక...వైసిపికి భారీ షాక్



**కావలి, మే 3 ప్రభాతవార్త :** కావలి పట్టణానికి 2వ వార్డుకు చెందిన ప్ర ముఖ వ్యాపారవేత్త నర్రాభాస్కర్ యా దవ్ టిడిపిలో చేరడంతో ఆ వార్డులో వైసిపికి భారీ షాక్ తగిలినట్లయింది. వైసిపి పార్టీకి గుడ్‌బై చెప్పి శుక్రవారం టిడిపిలో చేరడంతో పట్టణంలో తీవ్ర చర్చనీయాంశమైంది. కావలి టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ బాబు ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. ఎన్డీఏ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి టిడిపి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. నర్రా భాస్కర్ యాదవ్ టిడిపిలో చేరడంతో 2వ వార్డులో వైసిపికి భారీ గండిపడుతుందన్నారు. ఆయన రాక మంచి పరిణామమన్నారు. భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ కావలిని అభివృద్ధి చేయగల సత్తా కావ్య కృష్ణారెడ్డికి వుందన్నారు. ఆయన తపన, ఆలోచనా విధానం నచ్చి కావలి అభివృద్ధి కావ్యతోనే సాధ్యమని నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాకా శ్రీనివాసులురెడ్డి, ఇస్కా విక్రమ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపిని వీడి టిడిపిలో చేరిన లెక్కల బ్రదర్స్



**కావలి, మే 3 ప్రభాతవార్త :** కావలి పట్టణం 23వ వార్డుకు చెందిన లెక్కల బ్రదర్స్ వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి సమక్షంలో వారు చేరారు. వారికి పార్టీ కండువలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని కావ్య హామీ ఇచ్చారు. లెక్కల బ్రదర్స్ టిడిపిలో చేరడంతో ఆ వార్డులో బలం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలా శ్రీనివాసులు, ఇస్కా విక్రమ్‌రెడ్డి, డాకా శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల హోమ్ ఓటింగ్ ప్రారంభం



**కావలి, మే 3 ప్రభాతవార్త :** పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులు కావలి నియోజక వర్గంలో 186 మంది హోమ్ ఓటింగ్‌కు దరఖాస్తు చేశారు. దీంతో శుక్రవారం కావలిలో హోమ్ ఓటింగ్ ప్రక్రియకు కావలి ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి కె.శీనానాయక్ ప్రారంభించి శ్రీకారం చుట్టారు. ఓ వృద్ధుడి నివాసానికి ఎన్నికల సిబ్బందితో వెళ్లి ఓటు వేయించుకున్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి శీనానాయక్ మాట్లాడారు. ఈ రోజు 63 మంది వృద్ధులు వారి ఇళ్ళలో ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. 186 మంది దరఖాస్తు చేయగా 63 మంది ఓట్లు వేశారన్నారు. ఈ నెల 3,4,5,7,8,9 తేది లలో హోమ్ ఓటింగ్ ప్రక్రియను ముగించడం జరుగుతుందన్నారు. వృద్ధుల సౌలభ్యం కోసం ఎన్నికల కమిషన్ ఈ సౌకర్యాన్ని కల్పించిందన్నారు.

## కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి ఓటేస్తే ఇంకా అరాచకాలు పెరుగుతాయి



**కావలి, మే 3 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి మళ్లీ ఓటేస్తే కావలి ప్రాంతం అరాచకాలమయ మవుతుందని కావలి మాజీ ఎమ్మె ల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం సాయంత్రం కావలి పట్టణం పాతవూరులో బిజెపి, జనసేన, టిడిపి నేతలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వంటేరు రాకతో మహిళలు హారతులు పట్టారు. పాతవూరు ప్రజలు భారీగా స్వాగతం పలికి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎలాంటి వ్యక్తో కావలి ప్రజలందరూ తెలుసుకున్నారన్నారు. ఆయన అభివృద్ధిని విస్మరించి దోచుకోవడం, దాచుకోవడం, తప్పుడు కేసులు పెట్టడంలోనే నిమగ్నమయ్యారన్నారు. రెండు సార్లు ఆయనను గెలిపిస్తే అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుందన్న చందంగా కావలి మారిందన్నారు. ప్రజలు ఆలోచించాల్సి న తరుణం ఆసన్నమైందన్నారు. నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సేవాభావం కల్గిన మంచి వ్యక్తులు వేమిరెడ్డి, కావ్య కృష్ణారెడ్డిలన్నారు. సైకిల్ గుర్తుపై ఓటేసి వారిని గెలిపించాలన్నారు. తాను ఎమ్మెల్యేగా వున్న సమయంలో అభివృద్ధి చేసి చూపించానన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు. కావలి అరాచకాలకు కళ్లెం వేయాలంటే కావ్య కృష్ణారెడ్డిని గెలిపించాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో నెల్లూరు జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, జిల్లా ఉపాధ్యక్షురాలు పూనూరు మాధవిరెడ్డి, సవీంద్ర, నందకిరణ్, 5వ వార్డు టిడిపి అధ్యక్షులు చిలకపాటి శ్రీనివాసులు, వాకా శ్రీనివాసులురెడ్డి, రైతు నాయకుడు రామిరెడ్డి, మద్దూరి వెంకట శేషయ్య, మద్దూరి వెంకట కృష్ణ, అగులూరి రఘురామిరెడ్డి, వేలమూరి రమణారెడ్డి, కొర్రపాటి రవీంద్రారెడ్డి, జనిగర్ల మనోహర్, బిజెపి, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ విధులు సమర్థవంతంగా నిర్వహించాలి



**కోవూరు, మే 3 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ విధులకు హాజరయ్యే పీవోలు, ఏపీవోలు ఎటువంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా తమకు కేటాయించిన పోలింగ్ విధులను నిర్వహించేలా ప్రత్యేక దృష్టి సారించాలని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన శిక్షణా శిబిరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. పోలింగ్‌కు సంబంధించిన ఏమైనా సమస్యలుగానీ, సందేహాలు గానీ ఉంటే వెంటనే వాటిని నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రధానంగా ఈవీఎం మిషన్ వాడకంపై పోలింగ్ సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మే 13న పోలింగ్ జరగనున్న దృష్ట్యా ఎటువంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులకు ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోడీఆర్వో లవన్న్ని ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు మధు, రవికుమార్, తదితరులు ఉన్నారు.

## సామాజిక సమరసతసతా వేదిక ఆధ్వర్యంలో



**బుచ్చి మే3 ప్రభాతవార్త :** సా మాజిక సమరసతావేదిక బు చ్చిరెడ్డిపాళెం వారి ఆద్వర్యంలో స్ధానిక హరిజనవాడలో విద్యార్ధి అభినందన సభను నిర్వ హించారు. ఈకార్యక్ర మానికి ముఖ్య అతిధులుగా ఫణితి వెంకటరమణయ్య వ్యవహారించారు. ఇటీవల పదోతరగతి పరీక్షలలో ఈ ప్రాంత విద్యార్ధులు అత్యున్నత మార్కులు సాధించారు. వారిని సమరసతా వేదిక ఆద్వర్యంలో అభినందించడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి సుధీర్, కన్వీనర్ ఇనుగూరు సుబ్బారావు, విశ్రాంతి ఉపాధ్యాయులు యానాధయ్య, గోపాలకృష్ణయ్య, స్కూల్ కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్, స్ధానిక మహిళలు విద్యార్ధులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడుతు చిన్న కుటుంబలాలోని విద్యార్ధులు కష్టపడి అత్యున్నత మార్కులు సాధించినందుకు వేదిక తరపున అభినందనలు తెలియజేశారు. విద్యార్ధులు ఇంకా చదువులో రాణించాలని అత్యున్నత స్ధాయికి వెళ్లి ఇతరకు సహాయసహాకారాలు అందించాలని కోరారు. సిహెచ్ లక్ష్మీకీర్తన్ 592, అస్మిత 535, ప్రమోద్ 522, ప్రనూషా499 మార్కులు సాధించారు. వారికి సమరసత వేదిక తరుపున శాలువాలు కప్పి పోటోతో షీల్డ్ మరియు గిఫ్ట్ అందజేశారు.

## ప్రజా స్పందన అద్భుతం ఆదాల హిమబిందు



**నెల్లూరు రూరల్,మే 3,ప్రభాతవార్త :** గత 40 రోజులుగా తాను నిర్వహించిన ఇంటింటా ప్రచార కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు ఖచ్చితమైన క్లారిటీతో ఉన్నారని,గడిచిన ఐదేళ్లుగా వైయస్సార్సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పట్ల,గత 9 నెలలుగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగిన రూ.150 కోట్లు పైబడి అభివృద్ధి పట్ల నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజలు పూర్తిస్థాయిలో సంతృప్తితో ఉన్నారని,ప్రజల నుండి వస్తున్న స్పందన అద్భుతంగా ఉందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆందోళన ప్రభాకర్ రెడ్డి కుమార్తె ఆదాల హిమబిందు తెలిపారు.ఈ మేరకు ఆమె రూరల్ నియోజకవర్గంలోని 32వ డివిజన్లో ఆ డివిజన్ కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్ తో కలిసి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి మద్దతుగా ఇంటింటఆ ఎన్నికల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన నవరత్నాల ప్లస్ మేనిఫెస్టో పేదల పక్షంగా ఉందని,జగనన్న మేనిఫెస్టోపై ప్రజల్లో చాలా మంచి స్పందన వస్తుందని,చెప్పిందే చేస్తాడు చేయగలిగిందే చెప్తాడు అనే జగనన్న సూక్తిని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని ఆదాల హిమబిందు చెప్పారు.నెల్లూరు విజయడైరీ చైర్మన్ కొండ్రేడ్డి రంగారెడ్డి దిశ నిర్దేశంలో ఆదాల హిమబిందు ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య,పార్టీ సీనియర్ నాయకులు ఉదయగిరి నరసింహులు గౌడ్,నగర పార్టీ మహిళా అధ్యక్షురాలు కాకుటూరు,ఏపీ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్,నగర పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి,జిల్లా యూత్ నాయకులు పాశం తిరుపతి 32వ డివిజన్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



**ఉదయగిరి,మే3,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని సమీప గ్రామమైన దుర్గంపల్లి,ఉదయగిరి నియోజకవర్గ వైసీపీశాసనసభ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గెలుపుకొరకు ఉదయగిరి వైసీపీ మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి,మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఎలక్షన్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో మేకపాటి గెలుపుని ఎవ్వరూ ఆపలేరని ఉదయగిరి నియోజకవర్గ మేకపాటి కుటుంబం ఒక బ్రాండ్ అని ఎక్కడి నుండో వచ్చిన వారు ఇక్కడ అభివృద్ధి చేస్తామంటే నమ్మేస్థితిలో ప్రజలు లేరని అన్నారు.జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి తమకు నచ్చిన వారికి పథకాలు అందే విధంగా తెలుగుదేశం పార్టీ చేసిన పానలలో కులాలకు,మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు.ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా మే 13న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఎంపీ అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలను కోరారు.వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉదయగిరి దుర్గమును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయం ఖాయమన్నారు.వైసీపీ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే వైసీపీకి శ్రీరామరక్ష



**ముత్తుకూరు,మే3,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వైసీపీకి శ్రీరా మరక్ష అని పంటపాలెం సర్పంచ్ ఆలపాక సీనయ్య అన్నారు.శుక్రవారం మండలంలోని పంటపా లెం, ఈపూరు,దొరువులపాలెం వైకాపా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈపూరు పంచాయతీలో అనంతరావ్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో దొరువులపాలెంలో దువ్వూరు విశ్వమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,తిరుపతి లోక్‌సభఎంపీ అభ్యర్థి గురుమూర్తికి ఈ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విజయకుమార్‌రెడ్డి,ఉపసర్పంచ్ బ్రహ్మానందం,చెంగారెడ్డి,లెనీన్,ఈపూరు మాజీ ఉపసర్పంచ్‌లు వీరరాఘవయ్య,ఎన్.నాగేశ్వరరావు,నాయకులు మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింట ప్రచారం నిర్వహించిన కాకర్ల సతీమణి



**వరికుంట,మే3,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తప్పకుండా కాకర్ల సురేష్ గెలవాలని,అందుకు ప్రజలు సహకరించి ఉమ్మడి అభ్యర్థికి ఓటు వేయాలంటూ కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ అన్నారు.శుక్రవారం మండలంలోని విరువూరు గ్రామంలో ఆమె ఇంటింట ప్రచారం నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై కాకర్లను గెలిపించాలని కోరారు.చంద్రబాబునాయుడు తీసుకుని వచ్చిన సూపర్ సిక్స్ పథకాలు,నూతన మ్యానిఫెస్టో ద్వారా రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని కాబట్టి ఉమ్మడి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ కన్వీనర్ చంద్రా మధు సూధన్‌రావు,నేతలుచంద్రా ఉమామహేశ్వరరావు,గంగవ రపు పుల్లయ్యానాయుడు,అంద్రా బాలగురవారెడ్డి,కామేపల్లి వెంకటరత్నం,ఉపసర్పంచ్ పాలకొల్లు భాస్కర్‌రెడ్డి,గంగవరపు శివరామయ్య,వెంకటయ్య,నాదెండ్ల రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న మరలా సిఎం అయితేనే సంక్షేమపథకాలు



**బుచ్చి మే 3 ప్రభాతవార్త :** ప్రజలందరికి సంక్షేమపథకాలు అమలు కావాలంటే మరోసారి జగనన్న ముఖ్యమంత్రి కావాలని వైసిపి నాయకులు యరటపల్లి శివకుమార్,కో ఆప్షన్ మెంబర్ దస్తగిరి స్పష్టం చేశారు.బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని శాంతినగర్‌లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతు అవ్వాతాతలకు పెన్షన్ ఇంటి వద్దకు చేరాలంటే మరోసారి జగనన్నను ఆదరించాలని వారు కోరారు. ఎంపిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని,ఎమ్మెల్యేగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి విజయం చేకూర్చాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు తిరుమలరెడ్డి, షేక్ షబ్బీర్, షేక్.అన్వర్, మల్లి,షారు, అఖిల్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## 200 మంది పేదలకు అన్నదానం



**కావలి రూరల్, మే 3 ప్రభాతవార్త :** కావలి కచ్చేరిమిట్టకు చెందిన స్వర్గీయ శిఖరం శ్రీనివాస వరప్రసాద్ 3వ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి శిఖరం సుజాత, కుమారులు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ద్వారా కావలి పట్టణం సమీపంలోని శివరామసుబ్బయ్య గిరిజన కాలనీ, చెరువుకట్ట గిరిజన కాలనీ, జంగాల కాలనీలో 200 మంది పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ స్వర్గీయ శిఖరం శ్రీనివాసవరప్రసాద్ జ్ఞాపకార్థంగా సంయుక్త సేవా సంస్థ ద్వారా 200 మంది పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా వుందన్నారు. ఈ సందర్భంగా దాతలు శిఖరం సుజాత, వారి కుమారులకు ధన్యవాదాలు తెలిపారు.

## చంద్రబాబును ఎవ్వరు నమ్మరు కాకాణి



**మనుబోలు, మే3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, బీజేపీ, జనసేన ఉమ్మడి కూటమిని, మేనిఫెస్టోను, చంద్రబాబును జనాలు నమ్మే పరిస్థితుల్లో లేరని రాష్ట్ర వ్యవసాయ మంత్రి వర్యులు, సర్వేపల్లి వైకాపా అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. మండలంలో శుక్రవారం పిడూరు పాలెం, బద్దివోలు, అక్కంపేట, మడమనూరు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల రోడ్డు షోలో కాకాణి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో చంద్రబాబునాయుడు 607 వాగ్దానాలు ఇచ్చాడని, ఒక్క వాగ్దానం నెరవేర్చలేదని విమర్శించాడు. ప్రజలకు చంద్రబాబునాయుడుపై విశ్వాసం పోయిందని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మేనిఫెస్టో తనపై నమ్మకం ఉంటేనే ఓట్లు వేయమని అడుగున్నాడని కాకాణి గుర్తు చేశాడు. 2014లో మహిళలకు డ్వాక్రా రుణాలు రద్దు అని, రైతులకు రుణమాఫీ, మహాలక్ష్మీ పథకం, నిరుద్యోగ భృతి, అనేక హామీలు ఇచ్చి గెలిచిన తరువాత చంద్రబాబు హామీలు నెరవేర్చుకోలేకపోయాడని, అప్పుడు ఆయన చెప్పిన ఆడియో వాయిస్‌ను పలు చోట్ల కాకాణి వినిపించాడు. చంద్రబాబు ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసి ఆయన నిర్వాకం వల్ల వృద్ధులు, దివ్యాంగులు పింఛన్ కోసం అష్టకష్టాలు పడుతున్నారని, చంద్రబాబుది దుర్మార్గపు ఆలోచన అని విమర్శించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో అల్లిపురం రెడ్డి కళలు కంటున్నాడని, గతంలో మూడు సార్లు ఇలాగే తాను గెలుస్తానని చెప్పుకుని ఓడిపోయిన విషయాన్ని కాకాణి గుర్తుచేశాడు. మళ్లీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్ని పథకాలు కొనసాగిస్తాడని, మళ్లీ వైకాపాకు ప్రజలు పట్టం కట్టాలని పిలుపునిచ్చాడు. ముందుగా పిడూరుపాలెం గ్రామంలో ఆ గ్రామ నాయకులు ఏడెం మల్లిఖార్జునరెడ్డి, ఉగ్గుమూడి గోపిరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. బద్దివోలు గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ ఉగ్గుమూడి శశిరెడ్డి, టి.రామ్‌మోహన్‌రెడ్డి, టి.చంద్రశేఖర్, బి.కృష్ణయ్య సమక్షంలో కాకాణికి ఘన స్వాగతం పలికారు. పలు చోట్ల కాకాణికి పూలమాలలు వేసి హారతులు పట్టారు. అలాగే శుక్రవారం సాయంత్రం అక్కంపేట గ్రామంలో ఆ గ్రామ వైకాపా నేత అంబటి శ్రీనివాసులురెడ్డి, పి.శ్రీహరిరెడ్డి, దండు అమర్‌రెడ్డి, గిద్దంటి శ్రీనివాసులు, నిండలి వీరేంద్ర, చిలకూరు అనిల్‌రెడ్డి, చిట్టమూరు నరసారెడ్డి, దండు గిరిధర్‌రెడ్డి, పల్లంరెడ్డి హరిబాబురెడ్డి, పల్లంరెడ్డి భాస్కర్‌రెడ్డి, రాపూరు కృష్ణ ఆధ్వర్యంలో గ్రామంలో పూల వర్షం కురిపించారు. మంత్రి వెంట పార్టీ నాయకులు ఎంపీపీ గుండాల వజ్రమ్మ, బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, బొమ్మిరెడ్డి మధురెడ్డి, మారంరెడ్డి ప్రదీప్‌రెడ్డి, కొండూరు జనార్ధన్‌రెడ్డి, కొండూరు రామచంద్రారెడ్డి, టి.సతీష్‌రెడ్డి, వీరేపల్లి బ్రహ్మయ్య, కే.వెంకటరమణయ్య, పసుపులేటి రవి ఆధ్వర్యంలో పలుచోట్ల స్వాగతం లభించింది.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి చంద్రబాబు కృషి



**నెల్లూరు వైద్యం, మే 3, ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతేనే వారి కుటుంబం కూడా ఆర్థికంగా ఎదుగుతుందని ఆలోచనతో చంద్రబాబు నాయుడు మహిళల కోసం ప్రత్యేకంగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ఏర్పాటు చేసి ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, నగర ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ కుమార్తె సింధూర తెలిపారు. శుక్రవరం నగరంలో 7వ డివిజన్ నాగేంద్ర నగర్, నెట్టిగుంట రోడ్డు తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం డివిజన్ కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రితో కలసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికెళ్ళి 2014 నుంచి 2019 వరకు మంత్రిగా నెల్లూరుకు నారాయణ చేసిన అభివృద్ధిని వివరించారు. అదే విధంగా చంద్రబాబు విడుదల చేసిన టిడిపి మేనిఫెస్టోను ప్రజలకి వివరించారు. మే 13న ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి నారాయణను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపిగా గెలిపించాలని కోరారు. అనంతరం డాక్టర్ సంధూర పొంగూరు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పడడం తక్షణ అవసరమని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసిపి పాలనలో ఈ ఐదేళ్లలో మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, తనను ఈ డివిజన్‌లో ఎక్కువ మంది మహిళలు కలసి వారి సమస్యలు తెలిపారని పేర్కొన్నారు. చంద్రబాబు మ్యానిఫెస్టోలో మహిళలకు ఎన్నో వరాలు ప్రకటించారని తెలుపుతూ ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంత మందికి చదివించేందుకు ఒక్కొక్కరికి 15 వేలు ఇస్తామని చెప్పివున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అంతేకాక 18 నుండి 60 సంవత్సరాల వయసు గల మహిళలకు 1500 ఆర్థిక సహాయం అందజేస్తారన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా 3 నుండి 10 లక్షల వరకు రుణాలు ఇస్తామన్నారు. నెల్లూరులో నారాయణ కృషితో ముస్లీం మహిళలకు ప్రత్యేక కళాశాల పెట్టిన విషయం తెలిపారు. ఇంకా మ్యానిఫెస్టోలో మహిళలకు ఉచితంగా దీపం పథకం ద్వారా 3 గ్యాస్ సిలిండర్లు ఫ్రీగా ఇవ్వడం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. 7వ డివిజన్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. తన ఇంటింటి ప్రచారంలో ప్రజలే స్వచ్ఛందంగా వచ్చి మాకు స్వాగతం పలుకుతున్నారని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడిలో పెట్టి అనేక పరిశ్రమల్ని మన రాష్ట్రానికి తీసుకువచ్చి, యువతీ యువకులకు అండగా ఉండాలన్నదే చంద్రబాబు, లోకేష్, నారాయణల ప్రధాన లక్ష్యమన్నారు. గత ఐదేళ్లుగా ఉద్యోగస్తులందరికీ జీతాలు సక్రమంగా ఇవ్వకపోగా బెనిఫిట్స్‌ను పెండింగ్ పెట్టి ప్రభుత్వం వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగస్తులందరూ బాగుండాలన్న ఉద్దేశ్యంతోనే టిడిపి మేనిఫెస్టోలో ప్రతి నెల 1వ తేది జీతాలు అందజేస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారన్నారు. అదే విధంగా గ్రీన్స్ ట్యాక్స్ అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని చంద్రబాబు చెప్పారన్నారు. నిరుపేదలందరూ ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతోనే చంద్రబాబు నాయుడు టిడిపి మేనిఫెస్టోను రూపొందించారన్నారు. ప్రజలందరూ మే 13న సైకిల్ గుర్తుపై ఓటేసి నాన్నని ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపిగా భారీ మెజారిటీతో గెలిపించాలని సింధూర కోరారు.

## నేడు మంత్రి ఎన్నికల ప్రచారం

**పొదలకూరు, మే 3, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలో ఇనుకుర్తి, ముదిగేడు, దేగపూడి గ్రామాల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని వైసిపి పొదలకూరు ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి వైసిపి కార్యకర్తలు, నాయకులు, కాకాణి అభిమానులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## నారాయణ, వీపిఆర్‌లను గెలిపించండి



**నెల్లూరు వైద్యం, మే 3, ప్రభాతవార్త :** బీజేపిల, ఎన్డీయే కూటమి అభ్యర్థులైన పొంగూరు నారాయణ, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను గెలిపించాలని బిజేపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొట్లూరు శ్రీనివాసులు కోరారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని స్టోన్ హౌస్ పేట్ నెట్టిగుంట ప్రాంతములో మండలం అధ్యక్షులు ఆదినారాయణ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నెల్లూరు సిటీ అభ్యర్థి పొంగూరు నారాయణ, పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలకి సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపి గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి సుజన, శ్రీనివాస్ తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## వైసిపిని వీడి టీడీపిలోకి చేరికలు



**నెల్లూరు వైద్యం, మే 3, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం తిక్కవరప్పాడు పంచాయితీకి చెందిన దొడ్డక వెంకటేశ్వర్లు దొడ్డక నాగరాజు, మీసాల మల్లికార్జున, అద్దూరి కృష్ణయ్య, పొట్లూరు శ్రీనివాసులు, పత్రా మణి, పెద్ది పోలయ్యలు, అలాగే పూడిపర్తి నుంచి తుమ్మతాటి మల్లికార్జున, నరసింహలు, శుక్రవారం నగరంలోని వేదయపాలెంలో ఉన్న తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, సర్వేపల్లి నియోజకవర్గం అభ్యర్థి సోమిరెడ్డి, చంద్రమోహన్ రెడ్డి కార్యాలయంలో, సోమిరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికీ సోమిరెడ్డి పసుపు కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## పోలింగ్ కేంద్రాల్లో నిరంతర విద్యుత్తుని అందించండి



**నెల్లూరు వైద్యం, మే 3, ప్రభాతవార్త :** జిల్లాలోని ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల్లో నిరంతర విద్యుత్‌ని అందించాలని జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఆదేశించారు. శుక్రవారం నగరంలోని విద్యుత్ భవన్‌లో జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి. విజయన్ జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్‌తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని పోలింగ్ బూత్‌లలో నిరంతర విద్యుత్‌ను అందించే విధంగా అందరు సిద్ధంగా ఉండాలని తెలిపారు. సరఫరా విషయంలో ఎటువంటి చిన్న సమస్య కూడా రాకూడదని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలు ఉన్న 33 కెవి, 11 కెవి ఫిడర్స్ ను పెట్రోలింగ్ చేసుకోవాలని, ట్రాన్స్ఫార్మర్స్ ఎర్తింగ్, ఫ్యూజ్‌లు చెక్ చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల్లో కొన్ని ఏరియాలలో స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాటు చేస్తున్నారని సంబంధిత అధికారులు ఎలక్షన్ నోడల్ ఆఫీసర్స్‌తో సమన్వయం చేసుకుని స్ట్రాంగ్ రూమ్స్‌ను నిరంతరం విద్యుత్ అందించాలని తెలిపారు. ప్రతి సెక్షన్ ఆఫీసర్ వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు నిరంతరం విద్యుత్‌ను సరఫరా చేయుటకు యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకుని ఉండాలని తెలిపారు. అనగా ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రం వద్ద స్టాఫ్ ఉండే విధంగా యాక్షన్ ప్లాన్ చేసుకోవాలని తెలిపారు. బిల్లింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేసే విధంగా సంబంధిత సెక్షన్ ఆఫీసర్స్ మానిటరింగ్ చేస్తూ ఉండాలని తెలిపారు. బిల్లింగ్ మొత్తం ఐఆర్‌డిఏ బిల్లింగ్ జరగాలని ఒక్క సర్వీసు కూడ మ్యానువల్ బిల్లింగ్ జరగకూడదని తెలిపారు. జిఐఎస్ సర్వే ఇంకొద్దిగా మిగిలి ఉందని వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. కాలిపోయిన నియంత్రికలను నిర్దేశిత వ్యవధిలో మరమ్మత్తులు చేసి సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. కాలిపోయిన నియంత్రికలను జాప్యం లేకుండా తక్షణమే మరమ్మత్తులు చేసి అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర పాల్గొన్నారు.

## మీ బిడ్డల భవిష్యత్తు కోసం చంద్రబాబుని ఆశీర్వదించండి



**నెల్లూరు వైద్యం, మే 3, ప్రభాతవార్త :** మీ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు, నారాయణలను గెలిపించి ఆశీర్వదించాలని, తెలుగుదేశం పార్టీ నెల్లూరు నగర అభ్యర్థి పొంగూరు నారాయణ కూతురు పొంగూరు షరణి కోరారు. శుక్రవారం ఉదయం నగరంలోని 9వ డివిజన్ బంగాళాతోట పరిసర ప్రాంతాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ దామవరపు రాజశేఖర్ టిడిపి నాయకులు కువారపు బాలాజీ, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా షరణి మీడియానుద్దేశించి మాట్లాడుతూ నెల్లూరు నగరాన్ని అభివృద్ధి చేసింది తన తండ్రి నారాయణనేనని అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించేందుకు మున్సిపల్, ప్రభుత్వ పాఠశాలను ఎంతగానో అభివృద్ధి చేశారన్నారు. కరోనా సమయంలో మరణించిన వారికి వైసిపి ప్రభుత్వం కనీసం భీమా అందించలేదని, ప్రజల బాగోగులు నెల్లూరులో ఎక్కడ చూసినా రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని, కాలువల నుండి దుర్వాసన వెదజల్లుతోందని గతంలో తన తండ్రి నారాయణ మంత్రిగా ఉన్న సమయంలో హై ఎన్డ్ టెక్నాలజీతో రోడ్లను, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేసి దోమల రహిత నగరంగా చేసేందుకు ఏర్పాట్లు చేశారని, 90 శాతం పనులు పూర్తి చేస్తే వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని గుర్తు చేశారు. నెల్లూరు నగరాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రధానంగా ఎవరి ఇంటికి వెళ్లిన వృద్ధులు, మహిళలు తమకు పింఛన్ రావడం లేదని తమ పిల్లలకు ఉద్యోగాలు రాక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్తున్నారన్నారు. టిడిపి అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేస్తానని చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారని అలాగే రాష్ట్రంలోని 20 లక్షల మందికి రానున్న ఐదేళ్లలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని అప్పటివరకు నిరుద్యోగ భృతి కింద యువకులకు 3000 ఆర్థిక చేయూతని అందిస్తారని. నిబంధనలతో పనిలేకుండా అలాగే అర్హులైన వృద్ధులు, మహిళలకు, వికలాంగులకు పింఛన్లు అందించే బాధ్యత టిడిపి ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. టిడిపి అభ్యర్థులు ఎమ్మెల్యేగా నారాయణకు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఓటేసి గెలిపించాలని షరణి ప్రజలను కోరారు.

## ఖాజా నగర్‌కి చెందిన పలువురు టిడిపిలోకి చేరిక



**నెల్లూరు వైద్యం, మే 3, ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాలెం ఖాజా నగర్‌కి చెందిన పలువురు వైసిపి నేతలు టిడిపిలో చేరారు. శుక్రవారం నగరంలోని మాగుంట లేఔట్‌లో ఉన్న రాజ్యసభ సభ్యుడు నెల్లూరు ఎంపి అభ్యర్థి అయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో, ఎన్డీఏ కూటమి కోవూరు నియోజకవర్గ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, 25 మంది ముస్లిం యువకులు సురారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో పసుపు కండువాలను కప్పుకున్నారు. టిడిపిలో చేరిన వారిలో షాహల్, ఆరిఫ్, సబీర్, అల్తాఫ్, అబ్దుల్ రహీమ్, షకీర్ తదితరులు నెల్లూరు ఎంపి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థులైన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గెలుపుకు కృషి చేస్తామన్నారు.

## పింఛన్‌దారుల అగసాట్లు



**కలిగిరి, మే03, ప్రభాతవార్త :** పింఛన్‌దారులకు అగసాట్లు తప్పడంలేదు.రెడునెల్లుగా పింఛన్లకోసం వృద్ధులు అగసాట్లు పడుతున్నారు.గతంలో వాలెంటీర్లద్వారా ఇళ్లవద్దనే పింఛన్లకు అలవాటు పడ్డ పింఛన్‌దారులు ఎన్నికల కోడ్ ఉండడంతో పింఛన్లకోసం సచివాలయాలచుట్టూ బ్యాంకుల చూట్టు తిరుగుతున్నారు.ప్రభుత్వం పింఛన్‌దారులకు వచ్చే డబ్బులు బ్యాంకుల్లో జమచేయడంతో పింఛన్ దారులు బ్యాంకులకు క్యూ కడుతున్నారు. ఎండ వేడిమికి తట్టుకోలేక ఉదయం 8గంటలకే బ్యాంకుల వద్ద క్యూకడుతున్నారు.అయితే బ్యాంకుశిబ్బంది తమ పనివేళలకు రావడం ఎండ వేడిమిపెగడంతో పింఛన్‌దారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఎండకూడా తమ ప్రతాపాన్ని చూపుతూ 46నుండి47డిగ్రీలు కాయడంతో ఎండలో పింఛన్‌తీసుకువెళ్లేసమయంలో పలు ఇబ్బందులకు గురౌతున్నారు.ఇది ఇలా ఉంటే బ్యాంకుల్లోకూడా పింఛన్‌దారుల్లో కొంతమందికి తిప్పలు తప్పడంలేదు.కొందరికి అకౌంట్లు పనిచేయకపోవడం, మరికొందరికి ఆదార్ సరిగా పనిచేయక పోవడంతో పలు ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారు.

## శ్రీ క్రోధి నామ సంవత్సర తెలుగు క్యాలెండర్‌లు ఆవిష్కరణ



**పొదలకూరు, మే 3, ప్రభాత వార్త :** పొదలకూరులో త్రిమత ఏకైక గురువు, ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర్ల దివ్య ఆశీసులతో త్రైత సిద్ధాంత తెలుగు ఉగాది క్యాలెండర్‌లను పొదలకూరు ఎస్ఐ రామకృష్ణ, ఎస్ఐ రాంబాబులు ఆవిష్కరించారు. అనంతరం క్యాలెండర్లను పోలీస్ సిబ్బంది, ఎంపిడిఓ సిబ్బందికి, ఎంఆర్ఓ సిబ్బందికి, ఎస్‌బిఐ బ్యాంకు వారికి వితరణ చేసారు. అనంతరం సిఐ మాట్లాడుతూ తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథులతో ఆంగ్ల తేదీలను పొందుపరచి తయారు చేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను అందించడం గొప్ప కాలసూచికను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ఇందూజ్ఞాన వేదిక.. ప్రబోధ సేవ సమితి పొదలకూరు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు పెంచల నరసయ్య, కొండయ్య, కృష్ణయ్య, సరోజనమ్మ షకీలా, శేషాద్రి, పద్మమ్మ, సరసారెడ్డి, భాగ్యమ్మ, సుధాకర్ ఆచారి, పెంచలయ్య, కిరణ్, హరి, కిషోర్ పాల్గొన్నారు.

## పొదలకూరులో పెన్షన్‌దారులు పాట్లు



**పొదలకూరు, మే 3, ప్రభాతవార్త :** మండలంలో ప్రతి నెల పెన్షన్లు అందుకుంటున్న ఫించన్‌దారులకు అనేక కష్టాలు ఎదురైయ్యాయి. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు అనారోగ్య పీడితులు బ్యాంక్ ఖాతాలు లేని వారు ఉదయం నుంచి బ్యాంకుల వద్ద బారులు తీరారు. గత రెండు రోజులు నుంచి సుమారు 45 డిగ్రీ ఉష్ణోగ్రత నమోదౌతున్న నేపథ్యంలో బ్యాంకుల వద్ద ఫించన్ దారులు ఓపిక నశించి నేలకొరుగుతున్నారు. వీస్తున్న వడగాలులకు తట్టుకోలేక తలపై గుడ్డ చుట్టుకుని తడిగుడ్డ అద్దుకుంటూ పెన్షన్ కోసం పాట్లు పడుతున్నారు. సచివాలయం సిబ్బంది ఖాతాలు మనుగడలో లేని వారికి నేరుగా ఇవ్వాల్సి ఉండడంతో వారు ఏ జాబితా ప్రకారం ఇవ్వాలే అర్థం కాకుండా తలలు పట్టుకుంటున్నారు. పెన్షన్ దారులు ఇబ్బందులను గుర్తించిన బ్యాంక్ అధికారులు ప్రత్యేకంగా రెండు కౌంటర్లను కూడా ఏర్పాటు చేసారు. బ్యాంకులో పడిన పింఛన్ సొమ్మును ఎటువంటి ఆంక్షలు లేకుండా చెల్లిస్తున్నామని బ్యాంకు అధికారులు చెబుతున్నారు. ఏది ఏమైనా వాలంటీర్ల ద్వారా నేరుగా ఇంటి వద్దకే వస్తున్న పెన్షన్ గడిచిన నెల నుంచి ఈ నెల కూడా లేకపోవడంతో అనేక సమస్యలు పింఛన్ దారులు ఎదురుకుంటున్నారు.

## గెలవాలనే ఆరాటం తప్ప విలువలు లేని వ్యక్తి పసుపులేటి !



**కావలి, మే 3 ప్రభాతవార్త :** ఎలాగైనా గెలవాలనే ఆరాటం తప్ప విలువలు లేని వ్యక్తి పసుపులేటి సుధాకర్ అని జనసేన పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆయన పోకడలపై మండిపడ్డారు. శుక్రవారం కావలి టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన సీనియర్ నాయకులు యం.వి.సిద్ధు, జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య, కావలి రూరల్ మండల అధ్యక్షుడు తిరుపతిస్వాములు పాల్గొని మాట్లాడారు. అన్ని పార్టీలు తిరిగి చివరకు స్వతంత్ర అభ్యర్థిగా పసుపులేటి పోటీ చేస్తున్నాడన్నారు. జనసేనకు, పసుపులేటికి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని గెలిపించాలన్నారు. 2019 ఎన్నికల సమయంలో చివరి నిమిషంలో వచ్చి జనసేన తరపున పసుపులేటి పోటీ చేశాడన్నారు. రెండు నెలలు తిరగక ముందే ఆయన బిజెపిలోకి వెళ్లిపోయారన్నారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలోకి వచ్చారన్నారు. ఇప్పుడు స్వతంత్ర అభ్యర్థినంటూ పోటీ నిలబడ్డాడని విమర్శించారు. అన్ని పార్టీలు తిరిగి ఇక ఏ పార్టీ లేదని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడన్నారు. జనసేన అభ్యర్దులు పోటీలో లేని నియోజకవర్గాలలో స్వతంత్ర అభ్యర్దులకు గ్లాస్ గుర్తు కేటాయించారన్నారు. పవన్‌కళ్యాణ్‌తో, జనసేనతో పసుపులేటికి ఎటువంటి సంబంధం లేదన్నారు. పసుపులేటి నిర్వహిస్తున్న ప్రచారంలో పవన్‌కళ్యాణ్ తనకు మద్దతు ఇచ్చాడని, జనసేన తరపున పోటీ చేస్తున్నానని పసుపులేటి నీచ రాజకీయాలకు దిగజారాడన్నారు. పవన్‌కళ్యాణ్‌ను బండబూతులు తిట్టి పార్టీకి రాజీనామా చేసి నేడు ఆ గుర్తు కోసం తాపత్రయపడటం దేనికి సంకేతమన్నారు. కావలి పట్టణంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా మోడీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ మద్దతుతో కావ్య కృష్ణారెడ్డి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని తెలిపారు. కావలి పట్టణంలోని ప్రజలు, పవన్‌కళ్యాణ్ అభిమానులు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు సైకిల్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డిని, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించాలని వారు కోరారు. ఈ సమావేశంలో కాపు నేతలు తోట శేషయ్య, పాలడుగు వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ యువనేతలు సురేంద్రనాయుడు, రామకృష్ణ, జయరాం, హరీష్, సాయికుమార్ ,బాలు, సాయికృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## సర్వేపల్లి నియోజకవర్గం నుంచి పలువురు టిడిపిలోకి చేరిక



**నెల్లూరు వైద్యం, మే 3, ప్రభాతవార్త :** సర్వేపల్లి నియోజకవర్గంలోని మనుబోలు మండలం, అక్కంపేట పంచాయితీ నుంచి షేక్ భాషా ఆధ్వర్యంలో మీరా షరీఫ్ మహమ్మద్ రఫీ, జి. మల్లికార్జున మీరా సాహెబ్ , లతీఫ్, షంషాద్, మస్తానమ్మ, దొరసానమ్మ, నజీర్ అమ్మ అమీనాలు, వెంకటాచలం మండలం ఈదగాలి పంచాయితీ పరిధిలోని శ్రీకాంత్ కాలనీకి చెందిన ఈగ నారాయణ, ప్రదీప్, రవి, సురేష్, పోట్లు అశోక్, రాపూర్ శ్రీహరి మల్లుగుంట రఘురామయ్య, నిమ్మ రాజేష్, తిరుమల శెట్టి, సుబ్బారావు, కత్తి సీనయ్య, పాపులూరి వినయ్, కొమరగిరి మల్లీ గంధర్ల శ్రీనివాసులు శుక్రవారం నగరంలోని వేదాయపాలెంలో ఉన్న తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి సర్వేపల్లి నియోజకవర్గం అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారందరికీ సోమిరెడ్డి పసుపు కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## హోమ్ బేస్‌డ్ ప్రక్రియ ప్రారంభం



**కోవూరు, మే 3 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి శుక్రవారం హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియ ఈ నెల 3,4,5 తేదీల్లో జరిగేలా ఇప్పటికే ఎన్నికల అధికారులు ప్రత్యేక రూట్ మ్యాప్ కూడా ఏర్పాటు చేశారు. ప్రతి మండలానికి డిప్యూటీ తహసీల్దార్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందం కూడా ఈ హోమ్ ఓటింగ్ ప్రక్రియకు ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియ ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగేలా ఎన్నికల ధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. కోవూరు నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 133 మంది ఓటర్లుకు వారి గృహంలోనే ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారుడీఆర్‌వో లవన్న్ అన్నారు.

